


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్


పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 16 జూన్ 2025 11 పేజీలు


# ఇక మా వల్ల కాదు

## - పంచాయతీ నిర్వాహణ పట్ల చేతులెత్తేస్తున్న కార్యదర్శులు
## - ఏడాదిగా పంచాయతీలకు పైసారాని వైనం
## - కుంటుపడుతున్న అభివృద్ధి

**సూర్య కోనరావుపేట**




నిధులు లేని పంచాయతీ నిర్వహణ బాధ్యతలు ఇక మా వల్ల కాదు బాబోయ్... అంటూ గ్రామపంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన దగ్గర నుండి ఇప్పటివరకు పంచాయతీలకు రావలసిన నిధులు రాకపోవడంతో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఏడాదిన్నర కాలంగా నిధులు లేక పోయినా ఉన్నత అధికారులు ఆదేశాల నుసారం ప్రతి ఒక పిలుపును వందశాతం చేపడుతూ కార్యదర్శులు ముందుకు సాగుతూ వెళ్లారు. గడిచిన ఏడాదికాలం నుండి ఎన్నో అప్పులు చేసి ట్రాక్టర్లకు డీజిల్, తాగునీటిసరఫరాకు, వీధిలైట్లను అమర్చడంతోపాటు అనేక అవసరాలను తమ జీతాల నుండి వెల్లతీసుకుంటూ వస్తున్నామని కార్యదర్శులు వాపోతు న్నారు. ఇప్పటివరకు ఏదోవిధంగా గ్రామ పంచాయతీ లను నడిపించామని ఇక మా వల్ల కాదంటూ కార్యద ర్శులు వారి (మిగతా 2లో)

### కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా

# గుర్తింపు అనే దానికి తానే నిదర్శనం

## - రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్
## - ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం
## - తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సూర్య-గోదావరిఖని**

సొంత ఊరు, ఇక్కడే చాయ్ తాగుతూ తిరిగిన తనకు గోదావరిఖని ప్రాంతంతో విడదీయరాని అనుబంధం తనకు (మిగతా 2లో)






### వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో

# విద్యుత్ ప్రమాదం

## - ఇద్దరి మృతి... పలువురికి తీవ్ర గాయాలు
## - పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**





కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డులో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరి మృతి చెందారు.పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో కరెంట్ షాక్ కలిగి బాలా జీ కళా ఆర్ట్స్ యజమాని అల్వాల వినోద్, బంటి సాయి మృతి చెందారు. దీనితో కోరుట్ల పట్టణం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. భారీ వినా యక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది. ఇట్టి ప్రమా దంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు. వినాయక చవితి పండగ ముగిసిన రెండు మూడు నెలల తర్వాత మళ్లీ వినాయకుల తయారి చేపడు తారు. మిగిలిన వినాయక (మిగతా 2లో)





# ఇక మా వల్ల కాదు

**(మొదటి పేజీ తరువాయి)**

ఉన్నతాధికారులకు నిర్మోహమాటంగానే చెప్పుకొస్తున్నారు. ఇటీవల కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డికి నిర్వహణ బాధ్యత చేపట్టడం తమకు కుదరదంటూ గంటాపథంగా చెబుతూ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు.జీతాల నుంచి పంచాయతీలకు ఖర్చుపెడితే కుటుంబాలు పోషించుకునేదెలా? కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీల్లో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలన చేపట్టారు. సర్పంచుల పదవికాలం ముగిసిన దగ్గర నుండి పంచాయతీలకు అటు కేంద్రం నుంచి కానీ రాష్ట్రం నుండి కానీ నిధులు సక్రమంగా పడకపోవడంతో పంచాయతీలోని అత్యవసరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి జీతభత్యాలకు సంబంధించిన సొమ్మును ఖర్చు చేస్తూ వస్తున్నారు. ఒకటి రెండు నెలలు అయితే ఏదో ఒకలాగా భరిస్తారు గాని ఇలా ఏడాది పొడుగునా భరించాలంటే వాళ్ల కుటుంబాల పోషణ పరిస్థితి ఏంటనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంటి అద్దెలు, రేషన్, నిత్యావసరాలు, పిల్లలకు స్కూల్ ఫీజులు మరి ఇవన్నీ ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శులకు వచ్చేదే అరకొర వేతనాలు. అందులో నుంచి పంచాయతీ ట్రాక్టర్లకు డీజీలు, తాగునీటి సరఫరాకు సంబంధించి మరమ్మతులు ఏమైనా ఉంటే వాటికి ఖర్చులు స్పేర్ పార్కు కావలసిన ఖర్చులు కార్యదర్శులు సొంతంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏడాదికాలంగా పంచాయతీ నిర్వహణ కోసం అందిన కాడల్లా అప్పులు చేసిన కార్యదర్శులు ఆ అప్పులు తీర్చలేక పంచాయతీలో నిధులు లేక ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. కార్యదర్శులందరూ మా వల్ల కాదు బాబోయ్ అంటూ ఉన్నత అధికారులు ముందు వారి గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యదర్శులు కష్టనష్టాలను వారు పడుతున్న ఇబ్బందులను గమనంలోకి తీసుకొని పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను వెంటనే ఇవ్వాలని కార్యదర్శులు ముక్తకంఠంతో కోరుతున్నారు. నిధులు లేకుంటే ఇక అప్పులు చేసి తిప్పలవడి పనులు చేయలేమని నిర్మోహమాటంగానే తేల్చి చెబుతున్నారు.

### పంచాయతీల్లో నిధులు లేక ఇబ్బందులు పడుతున్నాం

**- నవీన్ పంచాయతీ కార్యదర్శి,**

గత కొన్ని నెలలుగా పంచాయతీకి నిధులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాం. గ్రామ పంచాయతీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు జీతాలనుంచే చేయాల్సి వస్తున్నది. చాలా ఇబ్బందిగాఉంది. ప్రభుత్వం వెంటనే పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి.

### నిధులు లేకపోవడంతో పంచాయితీల నిర్వహణ భారంగా ఉంది.

**- కాసార్ల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి,**

గత ఏడాది కాలంగా పంచాయతీలకు సక్రమంగా నిధులురాకపోవడంతో నిర్వహణ చాలా భారంగా ఉంది. కార్యదర్శులు పరపతి ఉన్న కాడల్లా అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నారు. ఎలా తీర్చాలో అర్థం కాక సతమతమవుతున్నాం. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి.

# వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో విద్యుత్ ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి)**

విగ్రహాలు, మిగిలిన రంగులు, మట్టి, ఇతర సామగ్రితో అవసరమైన సరుకులు తెప్పించుకొని పనులను చేస్తుంటారు,ఏడు నెలల పాటు కష్టపడితేగానీ విగ్రహాల తయారి పూర్తికాదు,అందుకే మహారాష్ట్ర, యూపీ,బీహార్ నుండి వలస కార్మికులను తీసుకువచ్చి పనులు చేపడుతారు.అలాగే ఈ రోజు బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారిలో విగ్రహాల తయారీలో కళాకారులు నిమగ్నమయ్యారు, వినాయక విగ్రహం తడిగా ఉండడంవల్ల ఆరబెట్టేందుకు తొమ్మిది మంది విగ్రహాన్ని బయటకు తీసుకొస్తున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగ విగ్రహానికి అంటడం వల్ల అది పట్టుకున్న వారికి కరెంటు షాక్ వచ్చింది. దీంతో ఎక్కడికక్కడ వారు పడిపోయారు అక్కడే ఉన్న కొందరు వారిని రక్షించేందుకు, కరల సాయంతో తీగలను పక్కకు నెట్టారు అయినప్పటికీ అందులో ఏడూరికి గాయాలు కాగా ఇద్దరు మృతి చెందారు. కోరుట్ల పట్టణంలో భారీ వినాయక విగ్రహాల తరలింపులో విద్యుత్ షాక్ తగిలి ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరు మృతి చెందారు,మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులను చికిత్స కోసం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, నలుగురు పరిస్థితి విషమించడంతో చికిత్స కోసం జగిత్యాల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల శివారులోని కోరుట్ల బాలాజీ గణపతి విగ్రహాల తయారీ కేంద్రంలో జరిగింది. 33కేవీ విద్యుత్ తీగలు వినాయక విగ్రహనికి తగిలి 9 మందికి విద్యుత్ షాక్ కు గురి కాగా, ఇద్దరు బాలాజీ కళా ఆర్ట్స్ విగ్రహాల తయారి యజమాని అల్వాల వినోద్, బంటి సాయి లు మృతి చెందారు, కోరుట్ల గణేష్ విగ్రహాల తయారీ కేంద్రంలో కరెంట్ షాక్ లో మృతి చెందిన వాళ్లు , అల్వాల వినోద్ s/o లక్ష్మణ్,నెల్లుట్లా బంటి సాయి ఉండగా, అల్వాల నితిన్ s/oలక్ష్మణ్, వెంకట్ రెడ్డి రాజేష్ s/o శంకర్ , నెల్లుట్ల కృష్ణ s/o హను మంతు r/o అర్బన్ కాలనీ కోరుట్ల, సాయినాథ్ , హనుమంతు , ఆకాష్ UP రోషన్ UPలుగా గుర్తించారు. బతుకు తెరువు కోసం ఇతర రాష్ట్రాల నుండి గణేష్ విగ్రహాల తయారీ కోసం ఇక్కడికి వచ్చి విగ్రహాలను తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు.క్షతగాత్రులు జగిత్యాల ఏరియా అసుపత్రిలో కొందరు చికిత్స పొందుతుండగా మరి కొందరు ప్రైవేటు అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. .మృతులను, గాయపడిన వారిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మృతదేహాలను సందర్శించి అనంతరం గాయపడిన వారిని పరామర్శించారు.

# కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా గుర్తింపు అనే దానికి తానే నిదర్శనం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉందని, కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తలకు కూడా గుర్తింపు ఉంటుంది అనేది తనతో మరో రుజువైందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రి హెూదాలో మొదటిసారిగా గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన ఆయనకు స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ముందుగా మున్సిపాలి 'టీ' జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించిన ఆయన అక్కడి నుండి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తనపై ఉన్న నమ్మకంతో ఇచ్చిన శాఖలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని చెప్పారు. గతంలో తాను పనిచేసిన జడ్పీ చైర్మన్, ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవులకు వన్నె తెచ్చేలా పనిచేయడాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు తనకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తానని మరో మరో స్పష్టం చేశారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీ ని, రాహుల్ గాంధీ ని, రేవంత్ రెడ్డి ని, శ్రీధర్ బాబును మరిచిపోనని ఉద్వేగంగా చెప్పడం కనిపించింది. కష్టకాలంలో ఉన్న తనకు ఎమ్మెల్యేగా టికెట్ ఇవ్వడమే కాకుండా, తన వెంట ఉండి గెలుపుకు కృషి చేసి, మంత్రి పదవిని కూడా ఇవ్వడం అనేది కేవలం కాంగ్రెస్ పార్టీతో నే సాధ్యమని చెప్పుకొచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, ఇప్పుడు మొదటి తారీకు వచ్చింది అంటే బీఆర్ఎస్ పార్టీ, కేసిఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి గడ్డు కాలంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, పేద వాళ్లకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేది సాధారణమైన విషయం కాదని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని, రామగుండం నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తాను కూడా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను కచ్చితంగా తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి తీరుతారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడు లక్ష్మణ్ కుమార్ మంత్రి కావడం సంతోషంగా ఉందని, రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**- రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం**



**సూర్య, హుజురాబాద్**

సంస్థలో పనిచేసే పదవి విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే వాటిని చెల్లించాలని రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం కోరింది. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్ మెంట్ ఆర్టీసీ కార్మికులకు 2022 నుంచి లీవ్ ల బకాయిలు చెల్లించలేదని, 2017 ఏరియర్స్, పే స్కేల్ లో రావాల్సిన బకాయిలను కూడా సంస్థ ఇప్పటి వరకు చెల్లించలేదని అన్నారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు పెద్దగా పింఛన్ రాదు కాబట్టి వారి కుటుంబాలు గడవడం కష్టమవుతుందని అన్నారు. సంస్థ చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే యాజమాన్యం చెల్లించాలని అన్నారు. హయ్యర్ పింఛను డబ్బులు కట్టిన వారికి ఇప్పటి వరకు సక్రమంగా అందటం లేదని, కొందరు పెన్షన్ తీసుకోకుండానే చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండి తక్షణమే చొరవ తీసుకొని ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని, వృద్ధులైన కార్మికులకు చేదోడువాదోడుగా వ్యవహరించాలని, అనారోగ్యానికి గురైన కార్మికులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆర్టీసీ తార్నాక లో మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గోస్కుల ముత్యంరాజు, రంగు పండరి, కోశాధికారి సభ్యులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ఈ. వెంకట్రాం, నర్సయ్య, రావుల రఘుపతి, బత్తిని సంజీవ్, నారాయణ, అపరాధ శీను, అపరాధ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవ పురుషుల పొదుపు సంఘ అధ్యక్షులుగా రవి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మాధవ పురుషుల పొదుపు సంఘం నూతన అధ్యక్షుడిగా తౌర్రి రవి ఎన్నికయ్యారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని పాతవాడలో గల గౌడ సంఘం భవనం ఆవరణలో మాధవ పురుషుల పొదుపు సంఘం 11వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సంఘం యొక్క వార్షిక నివేదికలు, ఇతర వివరాలను సంఘ సభ్యులకు వివరించారు. సంఘ సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు సంఘం ఆదాయ, వ్యయాల వివరాలను అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొలిపాక కార్తీక్, సభ్యులుగా రాజు, నరేష్, రాజేంద్రప్రసాద్, విష్ణుమూర్తి, అశోక్, యాదగిరి లు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సంఘ సభ్యులు పసుల స్వామి, మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణం గౌడ కులానికి చెందిన పొన్నం స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారిది పేద కుటుంబం కావడం తో ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.నిరుపేద కుటుంబాలకు చెందిన వారు మరణిస్తే గౌడ యువజన సంఘం వారు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం అని స్థానికులు అభిప్రాయం వెలుబుచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమండ్ల గంగయ్య, గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొడిగె గంగరాజు, ముద్దం తిరుపతి, పూదరి మధు, మేడి రాకేష్, బొమ్మగాని రంజిత్, గుర్రం సాయి, బుర్ర హరీష్, బొడిగె శ్రీనివాస్, బోడిగే శ్రావణ్ లు పాల్గొన్నారు.

# బీసీ బిల్లుల ఆమోదంలో ఆలస్యమెందుకు

**- బీసీ సాధికారిత సంఘ నేత పొలాస నరేందర్**

**సూర్య, వేములవాడ**

బీసీలను మభ్యపెట్టకుండా రాజకీయ లబ్ధికై ఆటలాడకుండా చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని, లేదా రాష్ట్ర సాధన ఉద్యమంలా, మరో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడేలా ప్రభుత్వం చేయద్దని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఆయన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో, ద్య,ఉపాధి,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఉభయ సభల్లో మార్చి 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంకై వేరు వేరుగా పంపిన రెండు బీసీ రిజర్వేషన్ బిల్లులు సుమారు మూడు నెలల నుండి గవర్నర్ గఆమోదంతో కేంద్రానికి వెళ్ళాయా?లేదా ? వెలితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఎందుకు తెలుపడం లేదన్న విషయం తెలియక బీసీ వర్గాలు అనేక అనుమానాలు పడుచున్నారని అన్నారు. ఒక వేళ గవర్నర్ ఆమోదంతో బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపినట్లయితే,జూలై 21 నుంచి ఆగ స్టు 12 వరకు జరుగు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వరకు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పెండింగ్లో ఉండాల్సిందేనా,బీసీ రిజర్వే షన్ బిల్లుల ఆమోదానికి ప్రత్యామ్నాయ మార్గం చూడాలని ప్రభుత్వాలను నరేందర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సం స్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ,కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బీసీ బిల్లులు కేంద్రం ఆమోదం పొందకుండానే చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఎన్నిక లు నిర్వహిం చడం సాధ్యమా అని , ఇటీవ ల జరిగిన రాష్ట్ర కేబినెట్లో ఈ నెల ఆఖరున లేదా జూలై నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించుటపై చర్చించి నిర్ణయానికి వచ్చినట్లు,తదుపరి కేబినెట్లో తుది నిర్ణయం తీసుకోని ప్రకటన జారీ చేయనున్నట్లుగా ప్రచారం జరుగుచుండేనని నరేందర్



అన్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, నిర్వహించాలని, 1995 లో బీసీ రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, చట్టబద్ధంగా శాస్త్రీయ ంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయకుండానే, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని కొన్ని వర్గాలవారు కోర్టును ఆశ్ర యించగా,కోర్టు ' స్టే ' విధించడం తో గెలుపొందిన సర్పంచ్ లకు ఆరు మాసాల వరకు అధికారం ఇవ్వకుండా,పాత సర్పంచ్ లనే పర్సన్ ఇన్చార్జులుగా కొనసాగించారని ,గతంలో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, చట్ట బద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

## రాధా మాధవ్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బంపర్ డ్రా

**- విజేతకు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని ప్రముఖ రాధా మాధవ్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఆదివారం బంపర్ డ్రా నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా సిరిసిల్ల పట్టణంలో రాధా మాధవ్ షాపింగ్ మాల్ ప్రముఖ వస్త్ర దుకాణంగా వెలుగొందుతోంది. సరసమైన ధరలకు నాణ్యమైన వినూత్న డిజైన్ల తో కూడిన వస్త్రాలకు పట్టణంలోని రాధా మాధవ్ షాపింగ్ మాల్ కేంద్రంగా విరాజి ల్లుతోంది. ఆదివారం పట్టణం లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో జరిగిన బంపర్ డ్రాలో మొదటి బహుమతిగా రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ను అందజే శారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సాగర్ గురుస్వామి చేతుల మీదుగా మీదుగా జరిగిన డ్రాలో పట్ట ణానికి చెందిన పూజ అనే కస్టమర్ బుల్లెట్ బైక్ గెలపొందారు. గత నాలుగు నెలలుగా పట్టణంలోని రాధా మాధవ్ షాపింగ్ మాల్ లో షాపింగ్ చేసిన కస్టమర్లకు కూపన్లను అందజేశారు. శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డ్రా ద్వారా ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. రెండవ బహుమతి హెూండా యాక్టివా స్కూటీ ఈ. శ్రీలత అనే కస్టమర్ గెల్చు కోగా, మూడవ బహు మతి ఎలక్ట్రిక్ బైక్ కే.కస్తూరి అందుకున్నారు. నాలుగవ బహుమతిగా రెండు 55 ఇంచుల ఎల్ఈడి టీవీలు ఏం బాలయ్య,బి సంతోష్ లు గెలపొ ందగా, ఐదవ బహుమతిగా రెండు ఫ్రిడ్జ్ లను కే నందు, సిహెచ్ శ్రీనివాస్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధా మాధవ్ షాపింగ్ మాల్ అధినేత రాజూరి వంశీ శోభన్ దంపతులు, రాజూరి వాసుదేవరా యలు దంపతులతో పాటు సిరిసిల్ల పట్టణ ప్రముఖులు, కస్టమర్లు పాల్గొన్నారు.

## కవల పిల్లల మొదటి పుట్టిన రోజు మొక్కలు నాటిన శివంశ్ విహాన్ష

**సూర్య బోయినపల్లి..**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు గౌరవ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలో వారి ఇంటి ఆవరణలో తమ పిల్లల జన్మదిన పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు ఈ సంధర్భంగా వారు చెక్కపల్లి దీపిక ప్రవీణ్ మాట్లాడుతూ మా కుమారులు శివంషు విహాన్ష మొదటి పుట్టిన నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 48ఏళ్ల తర్వాత కేజీ పీజీ క్యాంపస్ లో కలయిక**




**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లోచదివిన 1977 పదో తరగతి బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం 48 ఏళ్ల తర్వాత ఆదివారం కేజీ టూ పీజీ విద్య ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. ఆనాటి విద్యార్థులంతా ఒకే చోట కలిసి జరిగిన జ్ఞాపకా లను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులుని నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ,"విపరీతమైన డబ్బు ఖర్చు పెట్టీ విలువల్లేని విద్యను ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలల ద్వారా మన పిల్లలకు కొని తెచ్చుకుంటున్నాంమని అన్నారు.ఇప్పటికీ అంతో ఇంతో విలువలు అందేది ప్రభుత్వ బడుల్లోనే అని, సహజ సిద్ధమైన ఆహారం, సంప్రదాయ ఆటలు, ఆరోగ్య యోగ క్షేమాలు, బడి తర్వాత కొట్టిన ఈతలు, మరుపు రానివని"అందరూ తమ ఆనందాలను పంచుకున్నారు. బోధన చేసిన గురువుల పేర్లను, వారివారికి మార్గదర్శులైన గురువుల సేవలను గురుతు చేసికొని కొనియాడారు. 40ఏళ్లుగా గల్ఫ్ సౌదిలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న అప్పటి విద్యార్థి మాట్లాడుతూ"ఈ కార్యక్రమంలో నేను తెలుగు మాట్లాడలేక పోతున్నా క్షమించండి"అని ఆప్యాయతగా తన మిత్రులను వేడుకోవడం తన అభిమాన గొప్పదనాన్ని చూపిస్తుంది. ఈ పాఠశాల అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి కుమారుడు సాంకేతిక విద్యా శాఖలో రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ , వివిధ విభాగాల ఉద్యోగులు ఉపాధ్యాయులు 48సంవత్సరాల క్రితం అనుభవించిన జ్ఞాపక బాల్యామృతాన్ని మళ్ళీ ఒక్కసారి ఆనందంగా ఆస్వాదించుకున్నారు. పూర్వ విద్యార్థుల స్కూల్ గ్రూపు అంద రూ నెలనెలా కొంత అమౌంట్ ను జమచేసుకొని వారి గ్రూపులోని బీద వాళ్ళు ఎవరున్నారో వారికి సహాయం చేయాలనే నిర్ణయం చేసుకు న్నారు. నిజామాబాద్ లో స్థాపించిన తన హాస్పిటల్లో ఉచిత వైద్యాన్ని అందిస్తానని ఒకరు హామీ ఇచ్చారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో కుంటాల హరీష్ ఆత్మహత్య చేసుకొని నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. మృతుని కుటుంబానికి పదవ తరగతి స్నేహితులు ఆదివారం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు .చిలువేరి నాగరాజు, బండారి మహేందర్, సావనపల్లి అనిల్, విలాసాగర్ వెంకటేష్ ,కుంట వెంకటేష్ ,దూస వెంకటేష్ , కె. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణములకు భూమి పూజ

**సూర్య, వేములవాడ**



వేములవాడ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్లా జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ సూచనలతో వేములవాడ ఉమ్మడి మండల ంలోని పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ గా వచ్చిన పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ జూలై 7 తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని, అలాగే ఎమ్మార్పీఎస్ ఉద్యమం 31 సంవత్సరములు గడిచిన శుభ సందర్భంగా వర్గీకరణ సాధించుకున్నాము కాబట్టి ఈ కార్యక్రమాన్ని గొప్ప పండుగలా జరుపుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాల నాయకులను, వివిధ పార్టీల నాయకు లను, మహిళా సంఘాలను మాజీ ప్రజా ప్రతినిధులను అందరిని ఆహ్వానిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సాధించుకున్న అనేక పథకాలు ఆరోగ్యశ్రీ వికలాంగుల పెన్షన్లు,తెలంగాణ ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ పాత్ర గుర్తుచేసుకుంటూ ఉద్యమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవునూరు ప్రభాకర్, ఖానాపూర్ లక్ష్మణ్, ఆవునూర్ లక్ష్మణ్, హనుమాజీపేట మాజీ సర్పంచ్ గొర్రె మైసయ్య, ఆవునూరు శంకరయ్య, ఆవు నూరి స్వామి, చింతాల్ టానా గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పుత్తూరు దేవరాజ్, కోలపూరి రాజమల్లు, కుమ్మరి మల్లేశం, రాజయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లీ దేవత కు బోనమెత్తిన పత్తికుంటపల్లే గ్రామం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని పత్తికుంట పల్లె గ్రామ దళితులు పోచమ్మతల్లీ దేవత కు బోనాలు నెత్తిన పెట్టి ఘనంగా పండుగను ఆదివారం జరుపుకున్నారు. మహిళ భక్తురాళ్లు బోనాలు నెత్తినపెట్టుకోని డప్పు చప్పుల్లమధ్య ఊరేగింపుగా ఆలయం వరకు మహిళలు పునకాలతో నృత్యాలు చేస్తూ చేరుకొని, అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ యేడు వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, మమ్మల్ని, పిల్లలను సల్లంగా చూసేలా అమ్మ వారి ఆశీస్సులు వుండేలా చూడాలని కోరుతూ మొక్కుకున్నారు.జుట్టు శేఖర్, జుట్టు వినోద్, మహేందర్, రమేష్, మధు, బాస్కర్, నరేష్, నవీన్, లక్ష్మణ్, సురేష్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమీర్ అలీఖాన్ కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**- మంత్రివర్గ విస్తరణలో ముస్లిం లకు అన్యాయం**

**- తుర్కా కాశీ జిల్లా అధ్యక్షుడు అజీజ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల :**



ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ కి మంత్రివర్గంలో చోటు కల్పించాలని తుర్కా కాశ రాజన్న జిల్లా అధ్యక్షుడు అజీజ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ కు మంత్రి వర్గంలో చోటు కల్పించకపోవడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు అజీజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంలో ముస్లింల పాత్ర కీలకమైనదని అన్నారు. అలాంటిది ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ మంత్రి వర్గ విస్తరణలో ఎమ్మెల్సీ అలీఖాన్ కు అవకాశం ఇవ్వాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 16 జూన్ 2025



# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు

## - డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిక్కీ జిల్లా కన్వీనర్ నల్ల శ్యామ్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ప్రపంచ మేధావుల్లో మేటి, రాజ్యాంగ రూప శిల్పి, ప్రతినిత్యం అంబేద్కర్ నువ్వు స్మరించుకోవడం బాధ్యత అన్నారు. దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం ఈ



కార్యక్రమం లక్ష్యం అన్నారు. డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయ వేత్త, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయ వేత్త. భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అధ్యక్షత వహించడం, దేశానికి మొట్ట మొదటి న్యాయ మంత్రిగా పనిచేసినందుకు ఆయన బాగా ప్రసిద్ధి చెందారని ఈ సందర్భంగా కొనియాడారు. అదేవిధంగా దళిత విద్యార్థులకు ఆర్థికంగా సహకరించాలని భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మద్దెల నారాయణ రిటైర్డ్ ఏంఈవో,మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్,నక్క విజయ్ రాష్ట్ర కార్యదర్శి,ధర్మపురి మాజీ ఏంపిపి ఎడ్ల చిట్టిబాబు, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, ఉద్యమ నాయకుల అధ్యక్షులు జవ్వాజి శంకర్, కొల్లూరి సురేందర్, కంటే అంజయ్య, పులి గోవర్ధన్, మాల సంఘం జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజన్న, దాసరి లక్ష్మణ్ మాజీ సర్పంచ్, ఉద్యోగం సంఘాల నాయకులు కయితీ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దె శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు తోట జగన్,సంకె మహేష్, బొల్లం రమేష్ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు,తకళ్ళ దేవయ్య, బాసమళ్ళ చంద్ర శేఖర్,తాళ్ల సత్యం, రాజేష్, బోధనపు శ్రీనివాస్, అశోక్,కండ్ల చిన్న లక్ష్మణ్, బూరుగుల ప్రకాష్, దాసండ్ల కమలాకర్,అశోక్,దాసరి ప్రవీణ్,తూం వెంకటేష్, బత్తుల ప్రదీప్,కుసుమ సాయి కిరణ్, గిద్దె శంకర్, బొట్ల రత్నయ్య, నకుమల్ల నరేందర్, పల్లె రవి, మల్లికార్జున, కొత్తూరు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుంది భారస వరస

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు

**సూర్య- కథలాపూర్**

ఫార్ములా ఈ కేసులో విచారణకు కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు పంపితే ప్రజా ప్రభుత్వంపై నిందలు వేయడం భారాస నాయకులకు దొంగ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని నిందలు వేస్తున్న భారస నాయకులు మీరు గతంలో చేసిన అవినీతిని ప్రజా ప్రభుత్వం బయట పెడుతుందని, అందరి జాతకాలు త్వరలో బయట పడతాయని అన్నారు. మీరు ఎ తప్పు చేయ కపోతే మీ నిజాయి తీని కోర్టులో



నిరూపించు కోవాలని సూచించారు. ప్రభుత్వంపై భారస నాయకులు అవగాహన లేకుండా మాట్లాడితే ఊరుకునేది లేదని మండి పడ్డారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలను వంచించారని, ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలని హితవు పలికారు. ఉచిత విద్యుత్తు, రూ:500 గ్యాస్ సబ్సిడీ, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనసుల్లో నిలిచిపోయిందని అన్నారు.

### మన ఊరు మన బడి పథకం నుండి

# బీర్పూర్ ప్రాథమిక పాఠశాలకు 43 డ్యూయల్ డెస్కులు సరఫరా

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ ఎంపీపీఎస్‌కు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం నుండి 43 డ్యూయల్ డెస్కులు రావడం జరిగింది. ఇందులో టైప్ వన్ గ్రీన్ కలర్ 11, టైపు వన్ బ్లూ కలర్ 11, టైపు టు బ్లూ కలర్ 21 ఉన్నాయి, ఈ డ్యూయల్ డెస్కులు "ద కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్" హైదరాబాద్ నుండి రావడం జరిగింది అని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్ ఎం



ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా అనేక రకాల ఉచితంగా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నాయి. ఇందులో డ్యూయల్ డెస్కులు,నోట్ బుక్స్, వర్క్ బుక్కులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగిజావ ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తుంది, కావున ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించండి. మన ఊరు మన బడిని కాపాడుకుందాం అని మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఇందులో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ఉన్నారు.

# నేడు జగిత్యాలకు ఎమ్మెల్సీ కవిత రాక

- కార్యక్రమాలను విజయవంతం చేయండి
- మాజీ జెడ్పి చైర్ పర్సన్ వసంత సురేష్

**సూర్య జగిత్యాల**



బిఆర్ఎస్ నాయకురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు జగిత్యాలలో పర్యటించనున్నారని జగిత్యాల జెడ్పీ తొలి మాజీ చైర్ పర్సన్ వసంత సురేష్ తెలిపారు. ఉదయం పది గంటలకు పొలాసలో ప్రగతి విజ్ఞాన్ పాఠశాలను, పదిన్నరకు పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద మినీ వస్త్రాలయం ప్రారంభిస్తారని తెలిపారు.పదకొండు గంటలకు నవ దుర్గ ఆలయం సందర్శించి అమ్మవారిని దర్శించుకుంటారని జగిత్యాల పట్టణ, నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజలలో భాగంగా సత్సంగం, ఆదిత్య హృదయం, భగవత్ గీత శ్లోకాలు పటించడం, అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తీర్థ ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఫౌండర్, చైర్మెన్ వద్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు గట్టు రాజేందర్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యా సాగర్-లత, ధర్మకర్త భారతాల రాజ సాగర్, రాజయ్య, మల్లారెడ్డి, రాజేష్, అర్చకులు చిలక ముక్కు నాగరాజు, విష్ణు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన సూరజ్ శివశంకర్

**సూర్య జగిత్యాల**

ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రంజిత్‌కు జగిత్యాల పట్టణానికి చెందిన సూరజ్ శివ శంకర్ పన్నెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించాడు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం రాయపేట తమ గ్రామంలో కూలి



పని చేసుకుంటున్నా దుర్గం కిష్టయ్య చిన్నక్క దంపతులకు కుమారుడు 2023-24లో ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి హైదరాబాదులో ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఉచితంగా సీటు పొందాడు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువులో ప్రతిభతో మంచి మార్కులతో పూర్తి చేశాడు. రెండవ విద్యా సంవత్సరం బుక్స్, హాస్టల్ ఫీస్ చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విషయం మిత్రుల ద్వారా తెలుసుకున్న జగిత్యాల పట్టణంకు చెందిన బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత సూరజ్ శివ శంకర్ హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలకు వెళ్లి రంజిత్‌కి పన్నెండు వేల రూపాయలు అందించాడు. నిరుపేద కుటుంబం వచ్చి ఎంబిబిఎస్ చదువుతున్న రంజిత్‌ను అభినందించి కోర్సు పూర్తి అయిన తర్వాత డాక్టర్ వృత్తి చేపట్టి నిరుపేదలకు సేవ చేయాలని సూరజ్ శివ శంకర్ కోరారు.

# ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కోరుట్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి సునీత ఆదేశాల మేరకు అర్హులైన బాలికలు అడ్మిషన్ పొందుటకు




దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారిని అమీనా బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, పీజీ, బిఈడి, టిటిసి కళాశాలో చదువుతున్న బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, ఓసి కులాలకు చెందిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహంలో గీజర్, టీవీ, ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం, నాణ్యమైన రుచికరమైన భోజనం, వసతి కల్పించబడునన్నారు. ఇతర వివరాలకు వసతిగృహంలో నేరుగా సంప్రదించాలని లేదా 9908724489 కు సంప్రదించవలసిందిగా కోరారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 16 జూన్ 2025




## ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్

**సూర్య ఓదెల**



ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఒగ్గుడోలు కళాకారులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తాను తన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ఎంపీ ఫండ్స్ నుండి ఆలయానికి భారీ నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్,అల్లం సతీష్, సాత్తూరి రవి, సామ రాజేందర్,శ్రీనివాస్ గౌడ్, బండి సది, శ్రీధర్, స్టేలిన్, భిక్షపతి, ఎర్రయ్య, రవీందర్, శ్రీనివాస్, శివ, రాజేశం, కాకా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

**సూర్య పాలకుర్తి**



మండల కేంద్రంలో ఆదివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సుమారు కోటి రూపాయల వ్యయంతో తాసిల్దార్ కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ కార్యాలయాలు కుపక్క భవనాలు లేకపోవడంతో కిరాయి భవనాల్లో ఉంటున్నాయి.చాలా సార్లు గతంలో కూడా పక్క భవనాల నిర్మాణ కొరకు అప్పటి పాలకులు ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని అవంతరాల వల్ల కార్యరూపం దాల్చలేదు. ఎట్టకేలకు నిర్మాణాలకు అంగీకారం కుదరడంతో ఎమ్మెల్యే భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాన్ని ఒకే చోట ఉండటం వల్ల అన్ని సేవలు అందరికీ అందుబాటులో ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా స్థానిక విమానాశ్రయం స్థలములో భూమి పూజ చేయడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సైతం ఎయిర్పోర్ట్ స్థలంలో నిర్మాణాలను ఏమిటని విస్తు పోయారు. ఒక దశలో ఆయన అధికారుల తీరుపై విస్మయంవ్యక్తం చేశారు. తాను జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని పెద్దపల్లి పాలకుర్తి మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఒక కొలిక్కి రావాలని సూచించారు. అంతే కాకుండా ఆయన స్థానిక తాసిల్దార్ ను సమ్మక్క గద్దెల వద్ద భవన నిర్మాణాల కొరకు అవకాశం ఉంటే చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు భయపు మనోహర్ రెడ్డి, బసంత నగర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాత రవీందర్, బసంత నగర్ మాజీ సర్పంచ్ వర్షవేని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గంగాధర రమేష్, పుట్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపల్లి తిరుపతి, జీడీ నగర్ మాజీ సర్పంచ్ సుర సమ్మయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు కే వాసుదేవరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాసిల్దార్ జేరిపోతుల సునీత, పంచాయతీరాజ్ అధికారులు హాజరయ్యారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**- జిల్లా అధ్యక్షులుగా మల్లావర్జుల వంశీ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు అశోక్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





టియుడబ్ల్యుజె పెద్దపల్లి జిల్లా ఎన్నికలు నిర్వహించారు. ఈనెల 14న శనివారం నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. వివిధ పదవులకు అనేక మంది నామినేషన్లు దాఖలు చెందిన సీనియర్ల చొరవతో ప్రతీ పోస్టుకు విరమణ అనంతరం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్ ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షులుగా మల్లావర్జుల వంశీ(గోదావరిఖని), ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు అశోక్ (పెద్దపల్లి), దాడుల వ్యతిరేక కమిటీ జిల్లా కన్వీనర్గా చింతకింది చంద్రమొగిలి, ఉపాధ్యక్షులుగా సాదుల సుగుణాకర్, కొమరోజు చంద్రమోహన్, ఆరెల్లి మల్లేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలే శివప్రసాద్, సహాయ కార్యదర్శులుగా గడ్డం రవీందర్, ముత్యాల నరసయ్య, జబ్బార్ ఖాన్, జ్యోతుల ప్రవీణ్, బైరం సతీష్ కుమార్, ఎండీ గౌస్ పాషా, కోశాధికారి తగరం రాజయ్య, ఈసి మెంబర్లుగా ఆకుల రమేష్, తిరుమల సురేష్, కొలిపాక మనోహర్ రెడ్డి, గాదే బాలయ్య, దేవర వేణి శ్రీధర్,మల్యాల రమేష్ గౌడ్, గసికంటి రవీందర్, తాళ్ల రమేష్, లక్కాకుల నాగరాజు, సిహెచ్. కిరణ్ కుమార్, వర్స శ్రీనివాస్, మంతెన రమేష్, బాషు మియా, మామిడి సత్యనారాయణ, కన్నం చంద్రమౌళి, ఎలువాక కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్, సహాయ ఎన్నికల అధికారి గుడ్ల శ్రీనివాస్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికన జిల్లా కమిటీ ప్రతినిధులను పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. దాడుల వ్యతిరేక కమిటీ జిల్లా కన్వీనర్గా చింతకింది చంద్రమొగిలి నియామకమయ్యారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

**సూర్య ధర్మారం**




పెద్దపెల్లి జిల్లా, ధర్మారం మండలం పత్తిపాక ఉన్నత పాఠశాలకు చెందిన 1990-91 (10వ తరగతి) బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.34 సంవత్సరాల క్రితం పదవ తరగతి వరకు పూర్తిచేసుకుని వెళ్లిపోయిన తర్వాత మళ్లీ ఈ రోజు స్నేహితులందరూ కలిసి పూర్వా విద్యార్థుల సమ్మేళనం జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు. మిత్రులందరు ఒకరికొకరు కలుసుకొని భార్య, పిల్లలను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నిర్వాహకులు ఇరుగురాల లక్ష్మణ్, కోయడ మధుకర్ గౌడ్,గూడూరి లక్ష్మణ్,మెన్నేని రాంచేందర్ రావు, ఏనుగు మల్లారెడ్డి,భాస్కర్,అంజయ్య,ఎండి సలీమ్,ఈగం మునిందర్,మద్దిరవి,సహాజీ,పార్ల శ్రీనివాస్, చెంద్రయ్య,పద్మ,అనసూర్య,జమున,జలజ, సువార్త శెంకరవ్వ,సువర్ణ,పద్మ తదితరులు మిత్రులు పాల్గొన్నారు.

## నేడు రైతు భరోసాపై ప్రత్యక్ష ప్రసారం

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని మూడు క్లస్టర్లలో ఉన్న రైతు వేదికలలో జూన్ 16 సోమవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా ప్రారంభోత్సవం రైతులకు పెట్టుబడి సహాయం ఎకరానికి 12,000 చొప్పున సంవత్సరానికి అందించే కార్యక్రమంపై ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. మండల పరిధిలోని మూడు క్లస్టర్లలో సాయంత్రం 3 గంటలకు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలిగేడు క్లస్టర్లో ఎలిగేడు, లాలపల్లి, నారాయణపల్లి, ర్యాకలదేవుపల్లి, రాములపల్లి ధూళికట్ట క్లస్టర్లో ధూళికట్ట, ముప్పిరితోట, లోకపేట గ్రామాలు, సుల్తాన్పూర్ క్లస్టర్లో సుల్తాన్పూర్ శివపల్లి, బుర్హాన్ మియాపేట, నర్సాపూర్ గ్రామాల రైతులు తమ గ్రామాలకు సంబంధించిన క్లస్టర్లో హాజరై ఈ కార్యక్రమాన్ని వీక్షించవలసిందిగా కోరారు.

## ఆర్ & బి రోడ్డుకు గ్రహణం వీడేది ఎన్నడు?

**- దుమ్ము ధూళితో ఇబ్బందులు**


**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారులని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో ఆర్ & బి రోడ్డుకు గ్రహణం వీడేది ఏన్నడని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణంకు నిధులు కేటాయించిన సదర్ కాంట్రాక్టర్ పనులు సరిగ్గా చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిఎంఎఫ్టి నిధుల కింద ఈ రోడ్డు పనులు చేయాలని టెండర్లు పిలిచారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనుల నిర్వహణలో తాత్పర్యం చేస్తున్నారు. కంకర వేసి వదిలి వేయడంతో తీవ్రమైన దుమ్ము ధూళి వెలబడుతుంది. ప్రతిరోజు వందలాది లారీలు, వాహనాలు నడవడంతో స్థానిక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరెన్ని రోజులు ఈ అనుభూతిని పొందవలసి ఉంటుందోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా ఈ విషయంపై పెద్దపల్లి ఆర్ & బి ఈఈ బి.బావుసింగ్ను వివరణ కోరగా మరో 15 రోజులు బి.టి వేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షునిగా బాలే శివప్రసాద్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన (సూర్య దినపత్రిక రిపోర్టర్) బాలే శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన జిల్లా నూతన కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఆదివారం నిర్వహించిన మహాసభల సమావేశంలో రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల పాత్రికేయులు సొన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్ లింగం, సిద్ధం సదానందం, వీరగోని రమేష్ గౌడ్, అనుముల అనంతరెడ్డి, మేకల మల్లేష్ యాదవ్, మెట్టు మధుకర్, శ్రీమంతుల కొండాల్, జిలకర రమేష్, గాదర్ల వెంకట్రాజ్యం తదితరులు శాలువాతో సత్కరించి అభినందించారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## - ఆర్డీవో పి. మధుసూదన్

సూర్య జగిత్యాల అర్బన్

వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జగిత్యాల డివిజన్ రెవెన్యూ అధికారి పులి మధుసూదన్ గౌడ్ అన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 14 వ ప్రపంచ వయో వృద్ధులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను, ఆరుగురు ఉత్తమ కుమారులను,ఆరుగురు ఉత్తమ కోడళ్లను ఆర్డీవో సన్మానించారు. అనంతరం ఆర్డీవో పి.మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు వయోధికుల చట్టంపై అవగాహన సదస్సులు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుండడంను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ చట్టం ఉన్నా



వయోవృద్ధులపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు 2016లో రాష్ట్రంలో రిటైర్డ్ ఉన్నత అధికారి పి.నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల్లో ఏర్పాటు అయిన తమ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ వయోధికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం ప్రభుత్వం గుర్తించిన, కృషి చేస్తున్న ఏకయిక సంస్థ అని పేర్కొన్నారు. మా అసోసియేషన్ కృషితో జగిత్యాల జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమ నిర్మాణం పూర్తయితే నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు ఊరట కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్,జీవాకర్ రెడ్డి, ఎన్. శ్రీనివాస్‌లు రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెలముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు,కోయ్యేడ సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేటి రాజ్ మోహన్, కోశాధికారి లక్ష్మీనారాయణ,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,నక్క ఇంద్రయ్య, దేవేందర్ రావు,కొక్కు నారాయణ, ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్, పుత్రయ్య, త్యాగరాజు, యాకూబ్ హుస్సేన్,ఉమ్మడి జిల్లా విద్యార్థి జేపీసీ అధ్యక్షుడు దోనూరి భూమాచారి,వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి,సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు, రామ్ చంద్రం,సింగం భాస్కర్, పుప్పాల నర్సింగా రావు,అనుమల్ల సత్తయ్య, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ,దేవేంద్రమ్మ,బోబ్బాటి కరుణ, జిల్లా ,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల, వివిధ యువజన, మహిళా, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా 11 ఏళ్ల మోదీ సర్కార్ పాలన

**- పుప్పాల రఘు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్**

**- 11 ఏళ్ల మోదీ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిది**

**- కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్**

సూర్య కొత్తపల్లి,కరీంనగర్ రూరల్

కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామం సన్ గార్డెన్స్‌లో కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల సంకల్ప సభకు అధిక సంఖ్యలో విచ్చేసిన కరీంనగర్ రూరల్ బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పుప్పాల రఘు బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి మోదీ ప్రభుత్వం, 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి,



ప్రపంచానికి ప్రధాని మోదీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్, నోట్ల రద్దు, జీఎస్టీ, మేకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ లాంటివి మోదీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక, సాహసోపేత నిర్ణయాలు అన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి, రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడో సారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్‌డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, మోదీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు గాండ్ల గోపాల్, దూదం రమేష్, కూకట్ల రమేష్, దూదం శ్రీనివాస్,గుర్రం కమలాకర్ రెడ్డి,md అఫ్రోజ్,శివారెడ్డి,, దీపక్ తేజ, సృజన్, సునీల్, శ్రీనివాస్ దేవేందర్, రమేష్, సంజీవ్, అమరేందర్, మాధవ్,రాజు, మహేష్, నగేష్, ప్రదీప్ రెడ్డి, శ్రీనివాస్ మారుతి, వికాస్, రాము, రమేష్, శేఖర్, మోహన్ రెడ్డి, హరీష్, వినయ్, అజయ్, సచిన్ సంజయ్, అభిలాష్, అనిల్, వెంకటేష్, విక్రమ్, విజయ్, మల్లేష్ తదితరులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

సూర్య జమ్మికుంట

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవం పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్ష లు మోలుగూరి సదయ్య నాయకత్వం జమ్మికుంట పాత అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ బట్టి విక్రమార్క ప్రజాసేవలో కొనసాగుతూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు గూడపు సారంగపాణి, మదన్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ సజ్జు, జమ్మికుంట మండల అధ్యక్షులు రాజేశ్వరరావు, ఇల్లంతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండారపు సాయి, జమ్మికుంట మండల



యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్ గోపి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మానుపాటి సూర్య, తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి రవీందర్, కనుమల రామకృష్ణ, పోతుల రాయమల్లు, గుర్రపు ప్రవీణ్, నాగులపల్లి శ్రీనివాసు, ఉడుముల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 11సంవత్సరాల కేంద్ర అభివృద్ధిని ప్రజలకు కర పత్రాల ద్వారా వివరిస్తున్న బిజెపి నాయకులు

సూర్య - కథలాపూర్



వికసిత్ భారత్ అమృత్ కాల్,ప్రధాని మోదీ 11సంవత్సరాల అభివృద్ధిని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు వివరించారు. మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం బిజెపి పార్టీమండల అధ్యక్షుడు మారుతి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కూడల్ల వద్ద పదకొండు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచమడుగు వెంకటేశ్వర రావు, తెడ్డు మహేష్, కషోజీ ప్రతాప్, బద్రి సత్యం, కోడిపెల్లి అనిల్ రెడ్డి,సురేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# బుడుగు బలహీనవర్గాల నేత ఆదికి మంత్రి వర్గంలో చోటు ఇవ్వాలి

**- ఎన్ఎస్‌యుఐ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్ పటేల్**

సూర్య - కథలాపూర్



బుడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఎన్ఎస్‌యుఐ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అంటే అభివృద్ధా అనేలా నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్‌కు మంత్రి పదవి ఇస్తే మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని అన్నారు.14 సంవత్సరా లుగా కనబడని అభివృద్ధి ఈ 18 నెలల కాలంలో నియోజక వర్గ ప్రజలు చూస్తున్నారని, అటువంటి నాయకునికి మంత్రి పదవి ఇస్తే అటు ప్రభుత్వా నికి, ఇటు ప్రజలకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లో అత్యాధిక జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్‌కు త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను కోరారు.

# పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు స్వాగతం పలికిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్

పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దుద్దిళ్ల శ్రీనుబాబు మంథని వెళ్తున్న క్రమంలో బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.గత ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెస్



పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న శ్రీనుబాబుకు పిసిసిలో స్థానం కల్పించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కాంపెల్లి కీర్తి కుమార్, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్,దన్న సింగ్,సిరాజ్, ఖమ్రుద్దీన్, జూపాక సుదర్శన్,మీరజ్,ఇమామ్,ముల్లాల కవిత, అస్తపురం తిరుమల, హసీనా, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులుగా బాలే శివప్రసాద్

**- సన్మానించిన సారయ్య గౌడ్.**

సూర్య కాల్వ శ్రీరాంపూర్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే, ఐజేయు) పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాలే శివప్రసాద్ ను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ బోకే అందించి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట జిల్లా నాయకత్వంతో పాటు కాల్వ శ్రీరాంపూర్ మండల పాత్రికేయులు, నాయకులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల డిఏ బకాయిలు విడుదల చేయాలి

## - రాష్ట్ర అధ్యక్షులు రామారావు

**సూర్య, కరీంనగర్**

కరోనా సమయంలో కేంద్ర పెన్షనర్లు లకు నిలిపి వేసిన 36 ఇన్స్టాల్మెంట్స్ డిఏ లను ఇంతవరకు విడుదల చేయక పోయడం బాధాకరం, కేంద్రా నికి కూడ సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర పోస్టల్, RMS పెన్షనర్లు అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని వెంకట రామారావు దుయ్యా బేట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోస్టల్, RMS పెన్షనర్లు అసోసియేషన్ డైవార్షిక్ సమా వేశంలో కరీంనగర్ ప్రధాన తపాలా కార్యాల యం ముఖ్య అతిథి పాల్గొన్నారు జనవరి 2020 -July2020, జనవరి 2021,18 నెలలు 36 ఇన్స్టాల్మెంట్స్ డిఏలు అదే విధంగా వృద్దులు (సీనియర్ సిటిజెన్) లకు రైల్వే టికెట్స్ కాన్సెషన్ రద్దు చేసి ఇంతవరకు పునరుద్ధరణ చేయలేదని విమర్శించారు. దేశ ఆర్థిక పరిస్థితి మెరుగ్గా




ఉండి GST కలెక్షన్ రికార్డు బ్రేక్ సాధించిన కూడ న్యాయ సమ్మతముగా ఇవ్వవలసిన DAలు విడుదల చేయాలి వృద్ధులలను గౌరవించడం వారికీ రైల్వే రాయితి పునరుద్ధించాలి అని కోరారు. జాతీయ నాయకులు పి, సురేష్ కోర్ట్ తీర్పులు ఇచ్చిన కూడ కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులను, విశ్రాంత ఉద్యోగులను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారు తెలియజేసారు. కానీ తమ పార్లమెంట్ సభ్యులు తమ ఇష్టా రీతిలో జీతాలు, పెన్షన్స్ పెంచుకుంటూ పోయడం శోచనీయం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలాలు ద్రీన్ మాట్లాడుతూ కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వం CGHS వెలనెస్ సెంటర్ (ఆరోగ్య కేంద్రం) ఏర్పాటు చేయాలనీ కోరారు. బీజేపీ పార్లమెంట్ సభ్యులు, కేంద్రం మంత్రులు తమ నియోజకవ ర్గంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయం సంద ర్శించి, ఎలాంటి దుస్థితి ఉన్నాయో చూడాలని కోరారు.లక్ష్మీపతి అధ్యక్షులు జరిగిన సమావేశం లో రాష్ట్ర కార్యనిర్వక వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల రామేశం, కార్యదర్శి రాజయ్య, కోశాధికారి చంద్రమౌళి వారి నివేదికలు సమర్పించారు. నూతన కార్యదర్శిగా కొండపాక చంద్రమోహన్ రావు ఎన్నికయ్యారు. జిల్లా లోని వివిధ ప్రాంతం ల నుండి దాదాపు 100 వంద మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

## - టీడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి చేయండి - రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**సూర్య, కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**

రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వా ర్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాల ని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్య క్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుం డా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రె



స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరా డేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబో యే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించా రు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. పాలకుల పక్షాన చేరి పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేని సంఘాలకు సమస్యలపై నిజాయితీగా పోరాడుతున్న టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్‌లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహా సభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్‌ను బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నా యని, పాలకుల వివక్ష వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడి బాధ్యతలను నల్లగొండ సత్తయ్యకు అప్పగిస్తూ జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా ఫెడరేషన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కుడితాడు బాపు రావు, ఫెడరేషన్ నాయకులు గాదె కరుణాకర్ రావు, సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్ గౌడ్, కొమ్ము గణేష్, చట్ల శంకర్, గుండి కిరణ్, సురేష్, శంకర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా సెల్ ఫోన్ అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఎలబాక గ్రామా నికి చెందిన ఉట్ల సహన పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను వీణవంక పోలీసులు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసు కుని ఆదివారం బాధితురాలికి ఎస్ఐ ఆవుల తిరుపతి అందం చారు. ఉట్ల సహన గత నెలలో సెల్ ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ రఘుపతి సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని సహనకు ఎస్ఐ అప్పగించారు.

## ప్రకటన

రూప గుండేటి D/O సుదర్శన్ R/O కోరుట్ల అను నా పేరు వివాహం తర్వాత వాసాల కళ్యాణి W/O విజయ్, D/O సుదర్శన్‌గా మార్చబడినది. కావున రెండు పేర్లు నావేనని తెలియజేస్తున్నాను.

**ఇట్లు**
**వాసాల కళ్యాణి W/O విజయ్**
**కోరుట్ల**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిం దిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైము లతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**- నివాళులు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల రాజవ్వ అనారోగ్యంతో ఆదివారం మరణించింది. విషయం తెలిసిన రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారుడు సమ్మయ్య కు రూ. 2 వేలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట మాజీ వార్డు మెంబర్ చింతల రాజయ్య, ఉయ్యాల రాజు, అడి గొప్పుల వెంకయ్య, చింతల సమ్మయ్య, తిరుపతి, కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## పులి ఆంజనేయులు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం..

**సూర్య, రామడుగు**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తండ్రి గ పరుశురాం గౌడ్ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం కుటుంబా న్ని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగురి మహిపాల్ రెడ్డి, అలిగి మాజీ చైర్మన్ ఉప్పుల అంజని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, కోల రమేష్, బొమ్మరివేని తిరుపతి, నరసింగరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకేషనల్ విద్యతో పిల్లల్లో ఆత్మ విశ్వాసం

## - మారుతున్న పిల్లల ఆలోచన

**సూర్య, హుజురాబాద్**

సాంప్రదాయ విద్యకు తోడుగా వృత్తి విద్యలను పిల్లలకు బోధించడం ద్వారా వారిని సమగ్ర విద్యార్థిగా తయారు చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఒకేషనల్ విద్యతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సహజంగా సాంప్రదాయ విద్యలో ఆసక్తి ఉన్నవాళ్లు మాత్రమే ప్రయోజకులు అవుతున్నారు. దీనికి భిన్నంగా వారిలో ఉండే ఇతర ప్రతిభ అంశాలను గుర్తించి ఒకేషనల్ విద్య ద్వారా వారిని పరిపూర్ణంగా తయారు చేయవచ్చని లక్ష్యంతో 1984 - 85 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల స్థాయిలో ఒకేషనల్ విద్యను అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రవేశపెట్టారు. ప్రతి జిల్లాకు 15 పాఠశాలల చొప్పున మొత్తం రాష్ట్రంలో 345 పాఠశాలల్లో ఒకేషనల్ విద్యను సాంప్రదాయ విద్యతో కలిపి చదువుకునే అవకాశం ఏర్పాటు చేశారు. ఒకేషనల్ విద్యను బోధించడానికి ఒకేషనల్ వృత్తి విద్యా ఉపాధ్యాయులను నియమించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 150 పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు ఉన్నాయి. వీరికి బోధించడానికి సుమారు 250 మంది వృత్తి విద్య ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఒకేషనల్ విద్యను కలిగి ఉన్న పాఠశాలలో సాంప్రదాయ విద్యతో పాటు వృత్తి విద్యను వారికి నేర్పించి ఆ విషయంలో అవగాహన కల్పిస్తారు. వృత్తి విద్య కోర్సుల్లో కుట్టు పని, దుస్తుల తయారీ, అల్లిక, తోటల పెంపకం, కోళ్ల పెంపకం, చేపల పెంప కం, గృహ విద్యుద్దీకరణ, రేడియో



టీవి, సర్వీసింగ్, రిపేరింగ్, బుక్ బైండింగ్, కంపోజింగ్, పట్టు పరిశ్రమ, కంప్యూ టర్, విద్య, ఆరోగ్యము, సాధారణ చికిత్స మొదలైన కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సుల ద్వారా సాంప్రదాయ విద్యతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ కోర్సులలో పిల్లలను చేర్పిస్తే సాంప్రదాయం విద్య చదివే పిల్లల కన్నా ఒకేషనల్ పిల్లల్లో కొంత ఆత్మవి శ్వాసం ఎక్కువ ఉంటుందని చెప్పవచ్చు. ఈ కోర్సు హుజురాబాద్ పట్ట ణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో అందుబాటులో ఉంది. హుజురాబాద్ లో కుట్టుపని, దుస్తుల తయారీ, అల్లిక, తోటల పెంపకం, కోళ్ల పెంపకం కోర్సుల్లో పిల్లలకు తర్ఫీదునిస్తున్నారు.

**- వృత్తి విద్యకు పెరిగిన ఆదరణ....**
**టీచర్ రాములు....**



ప్రస్తుత కాలంలో వృత్తి విద్య పట్ల పిల్లలకు ఆసక్తి ఏర్పడడంతో ఆదరణ పెరిగిందని ఒకేషనల్ టీచర్ మ్యాక రాములు అన్నారు.

**- నమ్మకం పెరిగింది...**
**- విద్యార్థిని మేఘన....**



చదువుతో పాటు వృత్తి విద్య లో కుట్టు శిక్షణ నేర్చుకున్నాను. దాంతో నాపై నమ్మకం పెరిగిందని ఒకేషనల్ విద్యార్థి మేఘన అంది.

**- రెండు విద్యలు.... ఒకేసారి బోధన...**
**- శోభారాణి టీచర్.....**



సాంప్రదాయ విద్యతో పాటు ఒకేషనల్ కోర్సులను విద్యార్థులకు ఒకేసారి బోధించడం జరుగుతుందని, దీనివల్ల పిల్లలు రెండు రకాలుగా ప్రయోజనం పొందు తారని ఒకేషనల్ టీచర్ కందుకూరి శోభారాణి అన్నారు.

### రోడ్డు పనులు పూర్తవడంతో

# కొత్త రూపు సంతరించుకున్న మెయిన్ రోడ్డు

**- ఎన్నో ఆటంకాలు అయిన వెనకడుగు వేయలే - బండి సంజయ్ సహకారం మరువలేనిది**

**- గ్రామ అభివృద్ధి దృష్ట్యా వెనక్కి తగ్గలేదు - ప్రజలు, దుకాణ యజమానులు సహకారానికి ధన్యవాదలు**

**- అంగడి బజార్ నుండి మరిన్ని బస్సులు నడపాలి**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల పేరుకు మేజర్ గ్రామ పంచాయతీయే గాని అభివృద్ధిలో మాత్రం గత పదిహేను ఏళ్లుగా అంతంత మాత్రమే అని చెప్పుకోవచ్చు. విషయంలోకి వెళ్తే కొడిమ్యాల గ్రామ పంచాయితీ నుండి బస్టాండ్ వరకు గల మెయిన్ రోడ్ అద్వానంగా ఉన్నన్ని రోజుల్లో ప్రజలు నరకయాతన పడ్డారు. విపరీతమైన దుమ్ము, దూలి,ఎవరికైనా అవసరం ఉండి వారు తీసిన గుంతలు సరిగా పుడ్చక గుంతల మయమైన రోడ్డుపై ప్రజలు వాహనదారులు దుకాణదారులు నరకయాతన పడ్డ రోజులు దుకాణల సముదయల్లో ద్విచక్ర వాహనాల పార్కింగ్ సమస్య, డ్రైనేజి సమస్యతో రోడ్డుపై మురుగు నీరు ప్రవహించడం ఇలా చాలా సమస్యలు ఎదుర్కొన్న గ్రామ ప్రజలు. ఒకానొక సమయ ంలో సోషల్ మీడియా వేదికగా ఒక ఆటో వాహన దారుడు ఒక గర్భిణీని ఈ దారి నుండి జిల్లా కేంద్రాలకు హాస్పిటల్ కు తీసుకెళ్తే దారి మధ్యలో డెలివరీ అయ్యే అవకాశం ఉందని వారి



సమస్యను తెలిపిన రోజులు ఉన్నాయి. దాదాపు చుట్టు పద్నాలుగు గ్రామల ప్రజలు నిత్యం వారి అవసరలకు కొడిమ్యాల రావడం జరుగుతుంది. ఆ సమయంలో ట్రాఫిక్ సమస్య అనగాఎదురుగా ఒక పెద్ద వాహనం వస్తే రోడ్డు పై ఏటు నిల్చావాలో తెలిని రోజులు గడిపారు అలాంటిది రోడ్డు వెడల్పులో భాగంగా పూర్తి కానీ సెట్ బ్యాక్ లు పూర్తిగా చేసి,సిమెంట్ రోడ్డు వేయడంతో దుమ్ము, దూళి, సమస్య అధికామించగా, చాలా విశాలంగా కనిపించడం తో మెయిన్ రోడ్డు లో గల దుకాణదారులు రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన మండల రాజకీయ నాయకులపై హర్షం వ్యక్తం చేస్తున్నారు రోడ్డు అధ్వణంగా ఉన్న రోజుల్లో ఎంతో అసౌకర్యంగా ఉండేదాని. దుకాణాల ముందు వాహనాల పార్కింగ్ కి ఇబ్బంది ఉండేదాని. ఇపుడు అలాంటి సమస్య లేకుండా పోయింది అని తెలియజేశారు. వినాయక పండగ సందర్భంగా గాని దుర్గ దేవి నవరాత్రుల ఊరేగింపు సమయాల్లో భక్తులకు వాహనాలకు కొంత సమస్య ఉండేదాని ఇప్పుడు రోడ్డు వెడల్పుగాను సిమెంట్ రోడ్డు నిర్మించడం తో మండల కేంద్రంలో కొత్త కళ రూపుదిద్దుకుందని. గోవిందరం గ్రామానికి గాని ఇంక కోరుట్ల కు గాని వెళ్లే వాహనాలు ఇంతకుముందు సినిమా టాకీస్ రోడ్డు నుండి వెళ్లెవని ఇప్పుదు ఇదే దారిని ఉపయోగించడం వల్ల రోడ్డు నిత్యం వాహనాలతో కనబడుతుందని తద్వారా దుకాణ సముదాయల్లో ఆగి షాపింగ్ చేస్తున్నారని తెలియజేశారు. కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ అని పార్టీలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టి పెట్టలని ప్రజలు కోరుతున్నారు.




కొడిమ్యాల మెయిన్ రోడ్ చాలా అద్వానంగా ఉన్నన్ని రోజుల్లో ప్రజలు నరకయాతన పడ్డారు. విపరీతమైన దుమ్ము, దూలి, దుకాణల సముదయల్లో ద్విచక్ర వాహనాల పార్కింగ్ సమస్య, డ్రైనేజి సమస్యతో రోడ్డుపై మురుగు నీరు ప్రవహించడం ఇలా చాలా సమస్యలు ఎదుర్కొన్న గ్రామ ప్రజలు. దాదాపు చుట్టు పద్నాలుగు గ్రామల ప్రజలు నిత్యం వారి అవసరలకు కొడిమ్యాల రావడం జరుగుతుంది. ఆ సమయంలో ట్రాఫిక్ సమస్య అనగాఎదురుగా ఒక పెద్ద వాహనం వస్తే రోడ్డు పై ఏటు నిల్చావాలో తెలిని రోజులు గడిపారు.కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ అని పార్టీలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టిలో పెట్టుకోవాలని కోరారు.

**- దుకాణ యజమాని, ప్రణయ్**



గత కొన్ని సంవత్సరలుగా కొడిమ్యాల అంగడి బజార్ ప్రధాన దారి అధ్వణంగా ఏర్పడగా. ఆటో నడుపుతూ ఉపాధి పొందే మాకు రోజులో నాలుగు నుండి ఐదు సార్లు లోకల్ కిరాయి వెళ్తు ఉంటాము గుంతలమయమైన రోడ్డుతో వాహనాలు పదేపదే రిపేర్ కి వచ్చేవి అని ప్యాసింజర్ సైతం ఎంతో అసౌకర్యం గా ఉండేవారని. ఎట్టకేలకు పనులు పూర్తిచేసి రోడ్డు నిర్మాణం చేయడంతో ప్రజలు, వాహనదారులు ఈ రోడ్డు వేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు రానున్న రోజుల్లో రాజకీయాలకు అతీతంగా ఊరిని డెవలప్ చేయాలనీ అన్నారు

**- ఆటో యాజమని. ప్రభుదాస్**



కొడిమ్యాల మండల కేంద్రంలో అంగడి బజార్ మెయిన్ రోడ్డు నిర్మాణనికి ఎన్నో రోజుల నుండి ఆలోచన చేశానని కొంత వరకు జాప్యం అయినప్పటికీ పూర్తి చేయడం జరిగిందని ఇజిఎస్ నిధుల నుండి అరవై లక్షలు ఏర్పాటు చేయగా దాదాపు అరవై ఆరు లక్షలు ఖర్చు చేశానానీ అంతిమంగ ఊరు అభివృద్ధికి ఉపయోగపడాలని ఆలోచనతో అ అరులక్షలు వెచ్చించమని రోడ్డు పక్కన డ్రైనేజి ఏర్పాటు చేశామని, రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంబాలు సెట్ బ్యాక్ చేసి పనులు పూర్తి చేశామని కేంద్ర సహాయ మంత్రి బండి సజయ్ ప్రత్యేక సహకారంతో కొడిమ్యాల మండల కేంద్రంలో ఈ రోడ్డు పూర్తి చేసుకున్నామని బండి సంజయ్ గారికి కొడిమ్యాల మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే కొడిమ్యాల బీజేపీ మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి గారికి ధన్యవాదలు తెలియజేస్తున్నానానీ అలాగే రోడ్డు నిర్మాణ సమయంలో ప్రజలు అందించిన తోడ్పాటు కూడ మరువలేనిది అని దుకాణ యాజమునులు సైతం ఎంతో సహకరించరని విరందరి సహకారంతో ముప్పై రోజుల్లో రోడ్డు నిర్మించుకోగాలిగమని తెలియజేశారు. సిమెంట్ రోడ్డుకు స్వయంగా నీళ్ళు పడుతున్న తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహా రెడ్డి

**- తాజా మాజీ సర్పంచ్, ఏలేటి మమత నర్సింహా రెడ్డి**

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని వారి స్వగృహంలో వారాహి పూజ, హెూమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని, వారాహి అమ్మవార్ల దీవెన్లతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు.



## భూ నిర్వాసితులకు నష్ట పరిహార చెక్కుల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 20 మందికి చెక్కులు అందజేశారు. ఇప్పటిదాకా మొత్తం 70 మందికి చెక్కులు అందజేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్డిసి రాధాబాయి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య గంభీరావుపేట**



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రానికి చెందిన దుద్దెడ శంకర్ (50)వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు. శంకర్ కు ముగ్గురు కుమారులు.ఒక కుమారుడికి ఇటీవలే పెళ్లి కావడంతో అప్పు అయింది. ఈసారి వ్యవసాయం లో కూడా లాభాలు రాలేదు. మామిడి తోట కూడా నష్టం రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల బాధ అనారోగ్యం సహకరించక శంకర్ మృతి చెందాడని మృతుడి భార్య దుద్దెడ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రేమానందం తెలిపారు.

# వేములవాడలో మొదలైన రోడ్డు విస్తరణ పనులు

**- అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు కూల్చివేతలు**

**- 260 మంది నిర్వాసితుల్లో 60 మందికి పరిహారం - పోలీసుల భారీ బందోబస్తు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ, పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆదివారం అమరవీరుల స్థూపం నుండి రాజన్న ఆలయం వరకు విస్తరణ పనులను ఆర్ అండ్ బి శాఖ, మున్సిపల్ అధికారులు విస్తరణ పరులను ప్రారంభించారు. ప్రభుత్వ, దేవాలయం సంబంధించిన సముదాయ దుకాణాలను జెసిబి లతో తొలగిస్తున్నారు. వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సౌలభ్యం కోసం చేపట్టిన మెయిన్ రోడ్ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మటన్ మార్కెట్ ప్రాంతంలో నిర్మాణాల తొలగింపులో అధికారుల చర్యలు మొదలయ్యాయి. అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు ఉన్న నిర్మాణాలపై కూల్చివేతలు కొనసాగుతుండగా,2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నిర్వాసితులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించారు. 260 మంది నిర్వాసితులలో ఇప్పటి వరకు దాదాపు 60 మంది బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించినట్లు సమాచారం. ఇళ్ల స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం కింద రూ. 47 కోట్ల 80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని అధికారులు వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేస్తుందని తెలిపారు. గత 15 రోజుల క్రితమే నిర్వాసితులకు భవనాలు ఇండ్లు ఖాళీ చేయాలని నోటీసులు పంపినట్లుగా అధికారులు తెలియజేశారు. మిగతా నిర్వాసితుల చెక్కులను కోర్టులో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం కూల్చివేతలు మూడు,నాలుగు రోజుల్లో పూర్తికావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజల సహకారం తో ఈ పనులు సాఫీగా జరుగుతున్నాయి. పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఈ రహదారి విస్తరణ ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో రోడ్ వెడల్పు కార్యక్రమం దృష్ట్యా పట్టణంలో పనులు జరిగే ప్రదేశం నుండి 100 మీటర్ల



దూరం వరకు సోమవారం ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమలు చేసిన అధికారులు రోడ్ వెడల్పు పూర్తి అయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు తెలియజేశారు. వెల్లడి రోడ్డు వెడల్పులు భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సుమారుగా 200 మంది పోలీసుల బందోబస్తు మధ్య రోడ్డు విస్తరణ పనులను అధికారులు పనులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ అండ్ బి, దేవాలయ, మునిసిపల్ శాఖల అధికారుల పాటు సిబ్బంది ఉన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన..

### - 11 ఏళ్ల మోడీ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిది - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

**సూర్య, గంగాధర**

2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్. అన్నారు. . భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం రోజున గంగాధర మండల బిజెపి అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సంకల్ప సభ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోదీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం




తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు అన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు కోలా అశోక్ , కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తుం నారాయణ, ఎస్సీ మోచ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, సుభాష్ చంద్రశేఖర్, ప్రోగ్రామ్ సెల్ కన్వీనర్ తాళ్ళ రాజశేఖర్,ఆకుల మనోహర్, సుంకరి అనిల్ , చదల భాస్కర్ , పెంచాల రాములు, మల్లేశం, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీపతి రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు మండల నాయకులు జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతను చాటాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్,జ్యోతిబాపూ పూలే ఆలోచన విధానంతో బీసీలు అందరూ ఒకే ఐక్యవేదిక కిందికి రావాలనే ఆలోచన మన సాధన సమితి ఏర్పా టు చేయగా ఈరోజు జెండా ఆవిష్కరణ చేపట్టారు.మన ఆలోచన మన సాధన సమితి శాఖను ఏర్పాటు చేయగా ఈరోజు గాంధీ చౌక్,నేతన్న చౌరస్తా వద్ద జెండాలను ఆవిష్కరించా రు.గాంధీ చౌక్ లో మాస్ కన్వీనర్ వెంగల లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు.పాత బస్టాండ్ నేతన్న సాక్షిగా కన్వీనర్ డాక్టర్ జనపాల శంకరయ్య జండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంత ఆనందం,రాష్ట్ర ప్రచార కార్యదర్శి అశోక్ యాదవ్ పాల్గొని విద్యార్థుల విద్యా ఉద్యోగాల అవకాశాలలో బీసీలకు కేటాయించిన సీట్లు తారుమారు కాకుండా ఉండాలంటే బీసీలు ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలన్నారు.డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ ఎక్కువ శాతం బీసీ జనాభా ఉన్న అనైక్యత కారణంగానే ప్రశ్నించేతత్వం లోపించడం వల్లే ఎవరికో వంత పాడుతూ తిరగడం వల్లే బీసీల అనైక్యత చోటుచేసుకుందని ఈ అలవాట్లను వదిలించుకొని ఐక్యంగా ముందుకు సాగితే అంబేద్కర్ ఆలోచన విధానం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి దొంత దేవదాస్, ఏనుగుల ఎల్లయ్య,కోడం నారాయణ, వెంగళ శ్రీనివాస్,గజ్జల్లి రామ చంద్రం,తడుక శ్రీహరి పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరానికి స్పందన

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తిలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించిన పశువైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలోని పశువుల్లో వచ్చే సాధారణ వ్యాధులకుపశువైద్యాధికారులుముత్యంరెడ్డి, రాములు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సీజన్లో పశువుల ఆరోగ్యం పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి.సూపర్వైజర్ శ్రీనివాస్రెడ్డి, బయాఫ్ సాగర్, శ్రీనివాస్, మహేశ్, కార్యదర్శి అండెం రాజిరెడ్డి. రైతులు పాల్గొన్నారు.

## పోచమ్మకు తిరుగు బోనం..

## అమ్మవారికి వెండి కిరీటం అందజేసిన కార్తిక సత్యం..

**సూర్య, బోయినపల్లి.**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి నూతన ఆలయంలో ఆదివారం తిరుగు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేముల కార్తిక డాక్టర్ సత్యం దంపతులు వెండి కిరీటం అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అన్నప్రసాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 11 ఏళ్లలో మోడీ హయాంలోని భారత్ అభివృద్ధి...

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు...

**సూర్య, రామడుగు**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 11 సంవత్సరల కాలంలో దేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకవెళ్లిందని,తెలంగాణ లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లు అధికారంలో ఉన్న అభివృద్ధి మాత్రం కేంద్ర ప్రభుత్వం తోనే జరుగుతుందని తెలిపారు. వికసిత భారత్ లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్,గుంట అశోక్,సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్,నాయకులు బద్దం లక్ష్మారెడ్డి,మునిగంటి శ్రీనివాస్ చారి,కారుపాకల అంజిబాబు,బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా 11 ఏళ్ల మోదీ పాలన

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల సంకల్ప సభ జరిగింది. ఈ సభకు కరీంనగర్ రూరల్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014 లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం, 11 ఏళ్లలో భారత దేశ దిశ దశ మార్చిందని అన్నారు. భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన అనుగుణంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయ వంతం గా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, మాజీ అధ్యక్షుడు ఆది రెడ్డి, నేతలు మడుగురు సమ్మిరెడ్డి, దాసారపు ప్రభాకర్, ఎనగంటి శ్రీనివాస్, ఉడుత కుమార్, తాళ్ళపల్లి నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలి

### కొత్త పల్లి మాజీ ఉప సర్పంచ్ , సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌ

**సూర్య, కొత్తపల్లి**



స్థానిక సంస్థలలో బీసీలకు అధిక స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.బీసీ లకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రాధా మాధవ్ 40 వసంతాల వేడుక

**సూర్య, సిరిసిల్ల టౌన్**



హైదరాబాదు లాంటి మహానగరాలకు దీటుగా సిరిసిల్లలో ఏర్పాటుచేసిన రాధా మాధవ్ షాపింగ్ మాల్ మెగా బంపర్ డ్రా ఆదివారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు వస్త్రాల ను అందిస్తూ అందరి మన్ననలను పొందుతున్న రాధా మాధవ్ షాపింగ్ మాల్ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బంపర్ డ్రా కార్యక్రమంలో ఆదివారం రోజున డ్రా తీశారు. సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో మెగా బంపర్ డ్రా ను అతిథుల సమక్షంలో తీశారు.ఇందులో ప్రథమ బహుమతి టీ.పూజ రాయల్ ఎన్ఫీల్డ్,ద్వితీయ బహుమతి ఈ.శ్రీలత స్కూటీ,తృతీయ బహుమతి కే.కస్తూరి ఎలక్ట్రికల్ బైక్,నాలుగో బహుమతి బాలయ్య,సంతోష్ ఇద్దరికీ 53 ఇంచుల ఎల్ఈడి టీవీ,ఐదో బహుమతి కే నందు సిహెచ్ శ్రీనివాస్ ఇద్దరికి రిఫ్రిజిరేటర్ డ్రాలో గెలుపొందారు.ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ యజమాని రాచూరి వాసు దేవరాయ,వంశి శోభన్,కటకం సత్తయ్య, రాచ సాగర్ గురు స్వామి,సురేష్, రాజశేఖర్ అతిథులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే పేరుతో పొలంలో వరి నారు

### - అభిమానం చాటుకున్న రైతు రాజన్నల తిరుపతి

**సూర్య, చొప్పదండి**



రాజకీయ నాయకులు, సినిమా హీరోల మీద రక రకాలుగా అభిమానం చాటుకుంటారు కొందరు. అలాగే చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పై ప్రత్యేక అభిమానం చాటుకున్నాడు ఓ అభిమాని. చొప్పదండి పట్టణానికి చెందిన రాజన్నల తిరుపతి అనే రైతు తన పంట పొలం వరి నారు మడిలో ఇలా వినూత్నగా మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే పేరును వడ్ల గింజలతో ఇలా రాసి తన అభిమానాన్ని చాటాడు.గింజలు మొలకెత్తి ఎమ్మెల్యే పేరు పచ్చగా కనపడడంతో ఎంతో ఆకర్షణగా కనిపిస్తుంది.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

**సూర్య, మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఎస్సీ కులస్తుల ఆధ్వర్యం లోబోనాల ఉత్సవాల్లో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు అనంతరం బోనం ఎత్తు కున్నారు డప్పు చప్పుళ్ళ మధ్యబోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మ్యాక లక్ష్మణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ , దారం ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుముత్యం శంకర్ గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, తాళ్ల హరినాథ్, కటికం వినయ్ పున్నం సాయి, నాగులపేట సంజీవ్ , కోరేపు వెంకటేష్, కొండ బత్తిని అనిల్ బత్తిని మనోజ్ కుమార్, బండి రవి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉపముఖ్యమంత్రి బట్టి జన్మదిన వేడుకలు

### అన్నదానం నిర్వహించిన ఎస్సీ సెల్ నాయకులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భట్టి విక్రమార్క గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని , గతంలో వారు తెలంగాణ వ్యాప్తంగా చేసిన పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక శాఖ మంత్రిగా వారు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు నీరాజనం పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . తదనంతరం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జింజపల్లి వివేక్ ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, దండి రవీందర్, నితిన్ రెడ్డి, ఖలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు

**- భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్**

**సూర్య, కరీంనగర్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి ఆధ్వర్యంలో నాగుల మల్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా గరీబ్ కళ్యాణ్ యోజన ఎవరైతే నిరుపేద కుటుంబాలు ఉన్నాయో వారికి 35 కిలోల ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లలకు భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా తల్లిదండ్రులు పోస్ట్ ఆఫీస్ లో ప్రతినెలా ఎన్ని రూపాయలు జమ చేస్తే ఆ రూపాయలకు సమానంగా కేంద్ర ప్రభుత్వం జమ చేసి పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ఇబ్బందులు లేకుండా చూస్తుంది అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేయడంలో బండి సంజయ్ గారి కృషి ఎనలేనిది ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ ద్వారా గ్రామాలలో లక్షలాది రూపాయల సిసి రోడ్లు వైకుంఠధామాలు చెత్త వేరు చేసే చెడ్లు గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంలో బండి సంజయ్ కృషి ఎన లేనిది అని ఈ సందర్భంగా కొనియాడారు. మాజీ మండల అధ్యక్షుడు కాద్యాల రతన్ కుమార్ జువ్వాజి రమేష్ కట్ల సుమలత కోమటిరెడ్డి అంజన్ కుమార్ కదారి శ్రీనివాస్ బైరెడ్డి వంశీ మెరుగు మల్లేశం ఇల్లందుల ఆనంద్ భూత అధ్యక్షులు కట్ల వెంకటేష్ సుద్దాల రాజ్ కుమార్ రాచకొండ అనిల్ గుడిశాల రంజిత్ కుమార్ కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ప్రమాద భీమా కోటి చెల్లించాలి

**సూర్య, మల్లాపూర్**



మండలంలోని వాల్గొండ గ్రామంలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దుంపెట రాజేషం(40) విధుల్లో భాగంగా శనివారం ఉదయం వాల్గొండ శివారు వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభం పై మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఇటీవల ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లతో ఒప్పందం జరిపి విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వర్తించే చిన్న స్థాయి నుండి సిఎండి అధికారి వరకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా విధుల్లో మరణించిన దుంపెట రాజేషం కుటుంబానికి కోటి రూపాయల ఉద్యోగ ప్రమాద భీమ వర్తింపజేయాలని ప్రాణాలను పణంగా పెట్టి నిరంతరం సేవలందిస్తున్న విద్యుత్ శాఖ అధికారులకు ప్రభుత్వం అండగా నిలవాలని తోటి ఉద్యోగులు కోరుతున్నారు.

## మానవ జన్మకు ఆధ్యాత్మిక చింతనను మించిన మార్గం మరొకటి లేదు

**- బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



అన్ని జన్మల్లోకెల్లా మానవజన్మ లభించడం మన అదృష్టం ఈ మానవజన్మను సార్థకం చేసుకొనుటకు ఆధ్యాత్మిక చింతనకు మించిన మార్గం మరొకటి లేదని బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ ఉద్ఘాటించారు.సిరిసిల్ల దుర్గ భవాని సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీమద్భాగవత సప్తహాదీక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని జన్మల్లోకెల్లా మానవజన్మ లభించడం మన అదృష్టం ఈ మానవజన్మను సార్థకం చేసుకొనుట కు ఆధ్యాత్మిక చింతనకు మించిన మార్గం మరొకటి లేదని బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ ఉద్ఘాటించారు.సప్తహ ప్రవచనాలు నేటి నుండి సిరిసిల్ల కళ్యాణ లక్ష్మి గార్డెన్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి.నేటి నుండి ఈ నెల 22 వరకు వారం రోజులపాటు ఈ ప్రవచనాలు జరుగనున్నాయి.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల 30 నిమిషాల వరకు ప్రవచనాలు చేయనున్నారు. మొదటి రోజు కార్యక్రమం ఘనంగా ప్రారంభం కాగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఫణతుల మేఘరాజ్ శర్మ మాట్లాడుతూ భగవంతుని కథలను వినడం చదవడం వలన మనకు మోక్షం లభిస్తుందని అందుకే అన్ని వేదాలు శాస్త్రాలకు మూలమైన అష్టాదశ పురాణాల్లో అత్యంత శ్రేష్టమైన శ్రీమత్ భాగవతమును సప్తహాదీక్షగా ప్రవచనం చేస్తున్నట్లు తెలిపారు.అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ గొప్పదని దీనిని సార్థకం చేసుకోవాలంటే ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరమని తెలిపారు.ఎవరైతే ఆధ్యాత్మిక చింతన చేస్తారో వారంతా శ్రీహరి చెంతకు చేరుతారని అన్నారు.

## నలభై ఎనిమిది వసంతాల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



నలభై ఎనిమిది వసంతాలు గడిచాయి.పదో తరగతి తర్వాత విడిపోయిన బాల్య మిత్రులు ఇన్నేళ్ల తర్వాత ఒక్కచోట చేరారు.ఒక్కసారి తమ బాల్యాన్ని తడిమి చూసుకున్నారు.అనుభవాలు పంచుకున్నారు.ఆరు పదులు దాటిన వయసులో ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు.నాడు తమకు విద్యను బోధించిన గురువులను సత్కరించుకున్నారు.ఈ అపురూప ఆత్మీయ దృశ్యాలకు సిరిసిల్ల మానేరు తీరంలోని శ్రీ రేణుకా దేవి ఏసీ ఫంక్షన్ హాల్ వేదిక అయింది. సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1976-77 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఒక్కచోట కలుసుకున్నారు.76బి77 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహృదయ ఒక అపూర్వ ఆత్మీయ సమ్మేళనం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది చిన్ననాటి స్నేహితులు కలుసుకున్నారు.కుటుంబ వివరాలు, ఇన్నేళ్లుగా తాము పనిచేసిన వివరాలు తెలుపుతూ బాల్యం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.గురువుల పట్ల తాము చూపిన గౌరవాన్ని వారి బోధనతో తాము సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు నాడు బోధించిన గురువులను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు.సత్కారం పొందిన గురువులలో రిటైర్డ్ ఎన్సిసి ఆఫీసర్ మేజర్ మేకర్తి నారాయణ,రిటైర్డ్ ఎంఈఓ వి.రాజిరెడ్డి,రిటైర్డ్ డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు ఎనుగంటి బాలగంగాధర్,రిటైర్డ్ ఉపాధ్యాయులు పి బాపురెడ్డి, పత్తిపాక ఆనందం లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులుగా కోడం శ్రీనివాస్, నేరెళ్ల హనుమంతు,గర్దాస్ శ్రీనివాస్,మెట్టు రామస్వామి,వైద్య వరప్రసాద్,గన్నమనేని రాజేశ్వరరావు,పి.రవీందర్రావు,బుర్ర అంజయ్య గౌడ్,పత్తిపాక రవీందర్,వేముల రవీందర్,దుమాల కృష్ణ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా

## మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల ప్రయాణం

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్**


**సూర్య, గన్నేరువరం**



2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున గన్నేరువరం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు పేరపల్లి గ్రామంలో పలు కుటుంబాలను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కు చెందిన దోనికెనా సదానందం ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. పేరపల్లి గ్రామానికి చెందిన ఎరుకల గట్టమ్మ, గుమ్మడి నర్సయ్య లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెంట బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో ఆర్కిడ్ వారి ఉచిత వైద్య శిబిరం

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి మండలం కొలిమికుం టలో తాజా మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాతశ్రీనివాస్ గౌడ్ సౌజన్యంతో ఆదివారం ఆర్కిడ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్కిడ్ హాస్పిటల్స్ కరీంనగర్ డాక్టర్స్ డా.వంశీచంద్,డా.పెద్ది శ్రీలత,డా.పావని విక్రాంత్, డా.రవితేజ,డా.రవళి పాల్గొని 154 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందచేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ చైర్మన్ వికాస్ సింగ్, తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్,సత్తు తిరుపతి, మాజీ సర్పంచ్ లు చొక్కల్ల కన్నయ్య, నేరుమట్ల మల్లేశం, తోట ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక ధారుడ్యం.... మానసిక ఉల్లాసం

**- వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక:**



క్రీడాకారులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, శారీరక ధారుడ్యం ఏర్పడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో బిపిఎల్ టి-10 ఎస్-1 (బేతిగల్ ప్రీమియం లీగ్-1) క్రికెట్ టోర్నమెంట్ 18 జట్ల మధ్య జరుగగా ఆదివారం ముగింపు ఆట జరుగగా బేతిగల్, కోరపల్లి ల మధ్య జరుగగా కోరపల్లి జట్టు విన్నర్ గా నిలువగా, రన్నర్ గా బేతిగల్ జట్టు నిలిచింది. విన్నర్ కు రూ. 12 వేలు, రన్నర్ కు స్పాన్సర్ గా కాంగ్రెస్ నేత మాసాడి చొక్కారావు ప్రైజ్ మనీ, బహుమతులు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ విన్నర్, రన్నర్ జట్టులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, గ్రామ అధ్యక్షుడు మద్ది అనిల్, డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, దీక్షిత్, సీనియర్ నేతలు నల్ల కొండల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, చొప్పరి రాజయ్య, రాకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మడలం ధర్మారం గ్రామానికి చెందిన పాడి రైతు అన్నవేని తిరుపతి మృతి చెందగా కరీంనగర్ డైయిరీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కేజీల రైస్ బ్యాగులను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైయిరీ చైర్మన్ అసరి ఎల్లయ్య యాదవ్, డైరెక్టర్లు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, గంగుల బాలకిషన్, మూడికే మల్లయ్య, దుంద్రపల్లి బక్కయ్య,తాళ్లపల్లి పాపయ్య, బాలయ్య,, శ్రీనివాస్, కొమ్ము ఎల్లయ్య, అసరి లక్ష్మణ్, అన్నవేని వెంకన్న, భూమయ్య,కార్యదర్శి నక్క పర్శరాములు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా కు గురవుతున్నా అధికారులు పట్టించుకోరా?

**- నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలో 14 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసిన ప్రైవేట్ విద్యాసంస్థ.**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

సూర్య కరీంనగర్




తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలోని 574 సర్వే నంబర్ లో గల 14 ఎకరాల 8 గుంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, ఆ భూమిలో ప్రైవేటు విద్యాసంస్థ వారు ఆక్రమించి అందులో కళాశాల భవనాలు నిర్మించారని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నా అధికారులు పట్టించుకోరా అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధికారులను ప్రశ్నించారు.ఆదివారం కరీంనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల పలుకుబడితో, ప్రభుత్వ అధికారుల అండదండలతో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ విద్యాసంస్థ వారు ఆక్రమించి,అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టి విద్యాసంస్థలను నడుపుతున్నారని, ఆ భూమిపై ప్రభుత్వ అధికారుల నియంత్రణ కొరవడిందని, ఆ భూమిపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం దారుణమని, 2012లో అప్పటి తహసీల్దార్ 574 సర్వే నెంబర్ లోని 13 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులకు లేక కూడా రాశారని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం తన పలుకుబడితో అధికారులతో కుమ్మక్కై 574 సర్వే నెంబర్ ను 8 బై నెంబర్లను ఖాతాలుగా కేటాయించుకొని కబ్జా చేశారని,574/1 నుండి 574/7 వరకు ఒక్కొక్క బై నెంబర్ లో 1 ఎకరం 37 గుంటల భూమికి ఖాతా నెంబర్లు సృష్టించారని,అందుకు అధికారులు సహకరించారని శ్రీనివాస్ ఆరోపించారు.కేవలం 574/8 లో మాత్రమే 30 గుంటల భూమి ప్రొహిబిటెడ్ లిస్టులో కనిపిస్తుందని, మిగతా బై నెంబర్లతో కూడిన భూమిని కూడా జాబితాలో చేర్చాలన్నారు.ఇండియన్ జియో ప్లాట్ ఫామ్ ఆఫ్ ఇస్రో అనే శాటిలైట్ మ్యాప్ లో 574 సర్వే నెంబరును పరిశీలించగా 574/2లో ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన కార్యాలయం ఉన్నట్లుగా చూపిస్తుందని, మిగతా సర్వే నెంబర్ల ఖాతాలో కళాశాల భవనాల నిర్మాణ సముదాయం కనిపిస్తుందని తెలిపారు.కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని యదేచ్ఛగా కబ్జా చేసి ప్రైవేటు విద్యాసంస్థ నడుపుతున్న వాటిపై సమగ్రమైన విచారణ జరిపి హద్దులు నిర్ణయించి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంత పెద్ద ఎత్తున భూమి కబ్జాకు గురవుతుంటే అధికారులు చూస్తూ ఊరుకోవడం సరైనది కాదని, ఇంటి జాగ కోసం ప్రభుత్వ భూమిని పేదలు ఆక్రమిస్తే తక్షణమే స్పందించి వారిని బెదిరించి కేసులు బనాయించి పంపించే అధికారులు ఇంత పెద్ద ఎత్తున కబ్జాకు గురైన భూమిని గుర్తించకపోవడం విచారకరమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి 574 సర్వే నెంబర్ ను, కబ్జాకు గురైన 14 ఎకరాల 8 గంటల భూమిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, కబ్జా చేసిన విద్యాసంస్థ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో మంది పేదలు తిమ్మాపూర్, నుస్తులాపూర్ గ్రామాలలో ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక కిరాయి ఇండ్లల్లో నివసిస్తున్నారని వారందరికీ ఈ భూమిని పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు,భూ పోరాటాలు నిర్వహిస్తామని శ్రీనివాస్ తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.




## కలవచర్ల గ్రామంలో ఉచిత కంప్యూటర్ సాంకేతిక శిక్షణ

**- సర్టిఫికెట్ ల పంపిణీ**

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ గ్రామానికి చెందిన తిమ్మరాజు ప్రభాకర్ రావు-ఉషారాణి దంపతుల కుమారుడు అమెరికాలో ఉన్నత ఉద్యోగం చేసి హైదరాబాద్ సాఫ్ట్వేర్ కంపెనీ నడిపిస్తున్న తిమ్మరాజు వంశీ మోహన్ నిఖిల ఆధ్వర్యంలో కలవచర్ల గ్రామ పరిధిలోని శివరాం నగర్ లో ఆద్య కంప్యూటర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ నడుస్తుంది. విశాలమైన క్లాస్ రూమ్,కంప్యూటర్ ల్యాబ్ లతో కార్పొరేట్ స్థాయిలో నెలకొల్పి గ్రామీణ ప్రాంతంలో ఉండే విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్,జావా, సి లాంగ్వేజ్ లలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఇందులో భాగంగా మొదటి బ్యాచ్ 25 మంది విద్యార్థులకు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఉన్నత స్థాయిలో స్థిరపడిన సొంత ఊరిని మరిచిపోకుండా పేద విద్యార్థులకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎంతో మంచిదని అన్నారు. హైదరాబాద్ లో ఉండే వాటి స్థాయిలో కలవచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన తిమ్మరాజు ప్రభాకర్ రావు వారి కుమారుడు వంశీ మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువతో సన్మానం చేయడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ 25 మందికి శుభాకాంక్షలు తెలుపుతూ , గ్రామీణ ప్రాంతంలో ఉండే విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లయన్స్ క్లబ్ డైరెక్టర్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కంప్యూటర్ విద్యకు వేలల్లో ఖర్చు అయ్యే శిక్షణను ఉచితంగా అందివ్వడమే కాకుండా జాబ్ అసిస్టెన్స్ అందివ్వడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఈ కంప్యూటర్స్ డెవలప్మెంట్ సెంటర్ వారికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు సంతోష్, టెక్నికల్ ట్రైనర్ లు నరహరి,వికాస్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూరపాటి సత్య ప్రకాష్ రావు కు ఘన సన్మానం

సూర్య కాల్వ శ్రీరాంపూర్




రక్తదాత ఎట్ ద రేట్ ఆఫ్ 26. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఎక్కువసార్లు రక్తదానం చేసినటువంటి వ్యక్తులను ఆదివారం సన్మానించారు. అందులో భాగంగా 26 సార్లు రక్తదానం చేసిన మండలంలోని తారుపల్లి ఉన్నత పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కూరపాటి సత్య ప్రకాశ్ రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం, పాలకవర్గ సభ్యులు శ్రీనివాసరావు ,పొట్లపల్లి శ్రీనివాసరావు, వేణుగోపాల్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, హరిప్రసాద్,డాక్టర్ కే సుధాకర్ రెడ్డి, డాక్టర్ సంధ్యారాణి ,బిల్లా రమణారెడ్డి , పాపిరెడ్డిలు సత్య ప్రకాశ్ రావు రక్త దానం చేయడమే కాకుండా, రక్త దానం ఆవశ్యకతను తెలియచేసే విధంగా కరపత్రాలను ముద్రించడం అభినందనీయమన్నారు.

## ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సాధారణం

**- జిఎం బండి వెంకటయ్య**

సూర్య, సెంటినరీ కాలనీ



ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సాధారణం అని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయం పర్సనల్ విభాగంలో డిజిఎం (పర్సనల్) %ఎ% అధికార ప్రతినిధిగా విధులు నిర్వహించి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ పై వెళ్ళుతున్న ఎస్.అనిల్ కుమార్ కి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య రిలీవింగ్ ఆర్డర్ లెటర్ అందించారు. ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సాధారణమైన విషయమని, వెళ్లిన చోట కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి సంస్థకు, వ్యక్తిగతంగా మంచి పేరు సంపాదించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఏరియా సేఫ్టీ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఐఈడీ (డిజిఎం) మురళీకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన మున్సిపల్ కమిషనర్

సూర్య కరీంనగర్



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే వెంటనే చెల్లించాలి

**- అధికారుల సమస్యలన్నింటిని తీర్చాలి**

**- సింగరేణి సీఎంఓఏ అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్**

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థలో అహర్నిశలు కష్టపడుతున్న అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పీ.ఆర్.పీ) బోనస్ వెంటనే చెల్లించాలని కోల్ మైన్స్ ఆఫీసర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏ) అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కోల్ మైన్స్ అధికారుల సంఘం (సిఏంఓఏఐ) ఆధ్వర్యంలో సింగరేణి బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆర్జీ-2 ఏరియాలోని 8వ కాలనీ లోని ఎస్సీఓఏ క్లబ్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని ఏరియాల అధికారుల సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పీఆర్పీ (పర్ఫార్మెన్స్ రిలేటెడ్పే) అధికారుల ఇతర సమస్యలు, డిమాండ్లు, సంక్షేమం చాలా కాలంగా పరిష్కారం కానీ సమస్యల పైన వివిధ స్థాయిలో చేపట్ట వలసిన నిరసన కార్యక్రమాల కార్యాచరణ దిశగా చేపట్ట వలసిన కీలక అంశాలపై లోతుగా చర్చించడం జరిగింది. ఆర్జీ-2 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఏం.రాముడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్, సెక్రటరీ సిహెచ్ రాజగోపాల్, అన్ని ఏరియాల నుంచి వచ్చిన అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ కి సుమన్ టీవీ 2025 డాక్టర్ అవార్డు

సూర్య కరీంనగర్ టౌన్




సుమన్ టీవీ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లు వారు చేస్తున్న సామాజిక సేవ ప్రాతిపదికన సుమారు 500 మంది డాక్టర్లను గుర్తించి హైదరాబాదులోని హైటెక్స్ లోని నోవాటెల్ హోటల్ నందు జరిగిన కార్యక్రమంలో సుమన్ టీవీ డాక్టర్- 2025 అవార్డులను ఘనంగా ప్రధానం చేసింది. ఈ అవార్డులలో నగరానికి చెందిన డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ని వైద్య వృత్తిలో లేపరోస్కోపిక్ లేజర్, జనరల్ సర్జరీ విభాగాలలో గత రెండున్నర దశాబ్దాలుగా రోగులకు వారు చేస్తున్న సేవలకు, సామాజికపరంగా అలయన్స్ క్లబ్ ట్రస్ట్ స్థాపన, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ నందు రెండుసార్లు ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా వారు అందిస్తున్న విశిష్ట సేవలకు గాను సుమన్ టీవీ ప్రముఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ, ప్రముఖ ప్రసిద్ధ వైద్యులు డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సుమన్ టీవీ డాక్టర్ 2025 అవార్డును అందించడం జరిగింది. డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్కి ఈ అవార్డు రావడం పట్ల కరీంనగర్ నకు చెందిన డాక్టర్లు ఎడవల్లి విజయేందర్ రెడ్డి, ఎడవల్లి శైలజ, డాక్టర్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.మంగీలాల్, డాక్టర్ బి.సునీల్ రాజ్, డాక్టర్ విజయ మోహన్ రెడ్డి, డాక్టర్ రఘురామన్, డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ అమిత్, డాక్టర్ టి. కె.కె. నాయుడు, డాక్టర్ అరుణ్ కటూరి, డాక్టర్ బండారి రాజ్ కుమార్, డాక్టర్ జి. ప్రశాంత్, డాక్టర్ వై. నరేంద్ర, డా.రమణాచారి, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ పద్మజ వెన్నెల హాస్పిటల్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ సాయి మేఘన, సాయి ప్రీతం రేడియాలజిస్ట్ డాక్టర్ నరేందర్ రెడ్డి, అలాగే అలయన్స్ క్లబ్ ప్రముఖులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కొండా వేణు మూర్తి, కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, ఈద కుమారస్వామి, గాలిపల్లి నాగేశ్వర్, అచీవర్స్ వెంకటేశ్వర్లు, పులాల శ్యామ్, మెండి శ్రీలత, సాగర్ రెడ్డి, చంద్రశేఖర్, సుద్ధపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, సుధగోని మాధవి - కృష్ణ గౌడ్, హుజురాబాద్ నుండి మనోజ్, వెంకట్ రెడ్డి, గోదావరిఖని నుండి కొమరయ్య, రాజనర్సు, రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.